ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -330 పేజీలు - 08 వెల - 04/-

శుక్రవారం 24 అక్టోబర్ 2025

# టెక్నాలజీ రంగంలో భవిష్యత్ ప్రణాళికలు

## 12 ప్రముఖ టెక్నాలజీ కంపెనీల సీఈఓలతో చంద్రబాబు రౌండ్‌టేబుల్ సమావేశం



- రాష్ట్ర ప్రభుత్వ పురోగామి విధానాలను వివరించిన ముఖ్యమంత్రి
- విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానం
- బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన
- అబుదాబిలో పలువురు పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ





**అమరావతి, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మిగతాది 2లో...

# మా కృషి వల్లే ఏపీకి గూగుల్

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

## ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



అమరావతి, **, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు.

మిగతాది 2లో...

# వీడిన ఉత్కంఠ..

## బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్



- సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన
- రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన
- కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన
- కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

**, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

బీహార్ రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. మిగతా 2లో..

# కలిసి పనిచేద్దాం

## . టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు

- ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు
- ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్
- విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బుపా యాజమాన్యం



**, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా (%ఖూూా%) ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. మిగతాది 2లో...



# తిరువూరు రచ్చ

- కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్
- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు
- టికెట్ కోసం చిన్ని అనుచరులకు డబ్బులిచ్చానంటూ కొలికపూడి సంచలన ఆరోపణ
- బ్యాంకు స్టేట్‌మెంట్‌ను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టిన ఎమ్మెల్యే
- వివాదంపై దృష్టి సారించిన టీడీపీ అధిష్ఠానం
- ఇద్దరు నేతలను మంగళగిరికి పిలిచిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

2లో

# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

## మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!

- నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు
- ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం
- నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు



2లో


# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

హైదరాబాద్,, **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి** ..తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారుమిగతాది 2లో...

# తక్షణ సహాయ చర్యలు

- వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...
- దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష
- తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో..

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి



- భారీ మెజార్టీతో.. సునీత గెలవాలి
- వచ్చే 15 రోజులు కీలకం
- ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కీలకనేతలతో భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యూహంపై చర్చ

హైదరాబాద్, **, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

రాబోయే 15 రోజులే కీలకమ ని, నేతలందరూ అందర్శిన మన్వయం చేసుకుంటే ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని గులాబీ దళపతి కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేప థ్యంతో కేసీఆర్ ఎర్రవల్లిలో పలువురు పార్టీ నేతలతో గురువారం సమావేశమ య్యారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాక రావు. మిగతాది 2లో...

# మా కృషి వల్లే ఏపీకి గూగుల్

ఏపీ సీఎం చంద్రబాబు మీద జగన్ ఈసారి సరికొత్తగా విమర్శలు చేశారు. ఈ విమర్శలు అంతకు ముందు ఎవరు చేసినా జగన్ మాత్రం ఎపుడూ తన నోట ప్రస్తావించలేదు. ఈసారి మాత్రం ఆయన బాబుని ఆయన చెబుతున్న మాటలను హైదరాబాద్ తో ముడి పెట్టి మరీ సెటైర్లు వేశారు. అసలు హైదరాబాద్ తో బాబుకు ఏమి సంబంధం అని జగన్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధి తన క్రెడిట్ అని బాబు చెప్పుకునే హక్కు ఎక్కడిది అని నిలదీశారు.

**హైటెక్ సిటీ ఆయనది :**

హైటెక్ సిటీ అన్న ప్రతిపాదన ఆలోచన ఎగ్జిక్యూషన్ అంతా కాంగ్రెస్ కి చెందిన మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డిది అని జగన్ చెప్పుకొచ్చారు. నేదురుమల్లి ప్రభుత్వ రంగ సంస్థగా హైటెక్ సిటీని నిర్మించాలని ప్రతిపాదించారని ఆ విధంగా ఆయన హయాంలో వేగంగా అడుగులు పడ్డాయని అన్నారు. అంతే కాకుండా ఆరు ఎకరాలలో శంకుస్థాపన చేసింది కూడా నేదురుమల్లి అని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు తా తరువాత సీఎం అయ్యాక హైటెక్ సిటీని ప్రభుత్వ రంగంలో కాకుండా ప్రైవేట్ రంగంలోకి తెచ్చారని అదంతా తన ఘనత అని ఈ రోజుకీ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

జగన్ మరో ఆసక్తికరమైన విషయం చెప్పారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎం గా 2004లో దిగిపోయే నాటికి ఐటీ ఎగుమతులు కేవలం అయిదు వేల కోట్లు మాత్రమే అని చెప్పారు. అయితే 2004 నుంచి 2009 దాకా వైఎస్సార్ పాలించారని ఆయన హయాంలో ఐటీ ఎగుమతులు ఏకంగా 36 లక్షలకు ఎగబాకాయని అన్నారు. ఈ రోజున హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతుల మొత్తం ఏకంగా రెండు లక్షల కోట్ల దాకా పెరిగింది అంటే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలదే ఆ ఘనత అన్నారు. అయితే హైదరాబాద్ తో గత రెండు దశాబ్దాలుగా ఏ మాత్రం సంబంధం లేని చంద్రబాబు అంతా తన గొప్పతనం అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు హైటెక్ సిటీని తెచ్చి శంకుస్థాపన చేసిన నేదురుమల్లి జనార్ధన్ పేరుని ఏ రోజూ బాబు ప్రస్తావించలేదని జగన్ విమర్శించారు. హైదరాబాద్ లో అసలైన అభివృద్ధి అన్నది వైఎస్సార్ హయాలోనే జరిగింది అని జగన్ చెప్పారు.

**నిజాలు చెప్పేది లేదు :**

చంద్రబాబు తన మొత్తం రాజకీయ జీవితంలో నిజాలు ఎపుడూ చెప్పింది లేదని జగన్ ఫైర్ అయ్యారు. ఆయన ఎవరో చేసిన దానిని తన ఘనతగా చెప్పుకోవడమే అలవాటు చేసుకున్నారని జగన్ అన్నారు. క్రెడిట్ చోరీ లో బాబు ఎపుడూ పీక్స్ లో ఉంటారని అభివృద్ధిలో పాలనలో మాత్రం వెరీ వీక్ అని జగన్ దెప్పిపొడిచారు. మొత్తానికి హైదరాబాద్ అభివృద్ధి విషయంలో బాబుకు ఏ మాత్రం సంబంధం లేదని జగన్ ఘాటైన విమర్శలే చేశారు. దీనిని టీడీపీ నుంచి కౌంటర్లు ఎలా వస్తాయో చూడాల్సి ఉంది.

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

హైదరాబాద్,, **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో ఇటీవలే నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న గ్రూప్-1 పరీక్షపై తీవ్ర దుమారం రేగింది. ఈ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం సంచలనంగా మారింది. గ్రూప్-1 నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించారని ఆమె తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కవిత తన లేఖ ద్వారా సీజేఐని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో కవిత ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు కవిత వెల్లడించారు. ప్రశ్నాపత్రాల అనువాదంలో (ట్రాన్స్‌లేషన్) లోపాల వల్ల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సమాధాన పత్రాలను సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, దీంతో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్ పరీక్షకు మరో హాల్ టికెట్ నంబర్ కేటాయించడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్

**(మొదటి పేజీ తరువాయి)**

పాట్నాలోని మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు.

"తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం" అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు.

సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లోట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లోట్ ప్రకటించారు.

తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# తక్షణ సహాయ చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# టెక్నాలజీ రంగంలో భవిష్యత్ ప్రణాళికలు

**(మొదటి పేజీ తరువాయి)**

అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం ఛైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది. అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.

# తిరువూరు రచ్చ

**కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్**

**తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు**

**, అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**

అధికార తెలుగుదేశం పార్టీలో ఓ కొత్త వివాదం కలకలం రేపుతోంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎన్నికల టికెట్ కోసం ఎంపీ అనుచరులకు తాను డబ్బులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా ఆరోపించడం, అందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. టీడీపీ టికెట్ కోసం కేశినేని చిన్ని రూ. 5 కోట్లు అడిగారని కొలికపూడి ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ కోసం డబ్బు ఇచ్చానంటూ, ఆ మేరకు బ్యాంక్ స్టేట్ మెంట్ ను తన వాట్సాప్ స్టేటస్ గా పెట్టారు. అయితే ఈ వివాదంపై టీడీపీ అధినాయకత్వం దృష్టి సారించింది. రేపు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో దీనిపై పంచాయితీ చేయనున్నారు. రేపు పార్టీ కార్యాలయానికి రావాలంటూ ఎమ్మెల్యే కొలికపూడిని, ఎంపీ చిన్నిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలిచారు. పల్లా ఇద్దరితో చర్చించిన అనంతరం, ఈ వివాదాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

# కలిసి పనిచేద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**

టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు.

అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.


# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

**మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!**

**నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు**

**ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం**

**నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు**



హైదరాబాద్, **అక్టోబర్: 23 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**

బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది.

ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది. నలుగురు నామినీలను ఎంచుకున్నప్పుడు, ఎవరికి ఎంత వాటా (శాతం) చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తం వాటాలన్నీ కలిపి 100 శాతానికి సమానంగా ఉండాలి. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు చాలా సులభంగా, పారదర్శకంగా పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కస్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని సెక్షన్లు 10, 11, 12, 13.. నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన 'బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నిబంధనలు-2025'ను, సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో సెక్స్ రాకెట్ గుట్టురట్టు...

**ప్రధాన నిర్వాహకుడితో పాటు ఏడుగురు విటులు, రిసెప్షనిస్ట్ అరెస్ట్**

**యువతులకు ఉద్యోగాల ఆశ చూపి వ్యభిచారం**

**నిందితుల నుంచి నగదు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గుట్టుగా సాగుతున్న ఓ భారీ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌ను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ దందాపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిర్వాహకులతో పాటు విటులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా చెర నుంచి ఉజ్బెకిస్థాన్ యువతితో సహా ముగ్గురు మహిళలను రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఆర్-ఇన్ హోటల్‌లో వ్యభిచారం జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి హోటల్‌లోని 111, 112 నంబర్ గదులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ప్రధాన నిర్వాహకుడైన ఎండీ షరీఫ్‌ను అరెస్ట్ చేశారు. అతనితో పాటు ఏడుగురు విటులను, హోటల్ రిసెప్షనిస్ట్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. విటులంతా కర్నూలుకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. 'స్టైల్ మేకర్ సెలూన్' యజమాని అయిన ఎండీ షరీఫ్, ఆర్థికంగా వెనుకబడిన, ఉద్యోగాలు లేని యువతులను లక్ష్యంగా చేసుకుని ఈ దందాను నడుపుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. వారికి పెద్ద మొత్తంలో జీతాలు, కమీషన్లు ఇస్తామని ఆశ చూపి వ్యభిచార కూపంలోకి దింపుతున్నాడని పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి రూ. 5,950 నగదు, 13 మొబైల్ ఫోన్లు, 12 వాడని కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**

సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు, కీలక నేతలు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేసీఆర్ వారితో చర్చించారు. ప్రస్తుతం స్తుతం నియోజ నియోజకవర్గంలో నెలకొన్న పరి ణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలు చర్చించారు. కొన్ని రోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు నియో జకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కొత్తగా పార్టీలో చేరికలు, ప్రచార వ్యూహం తదితర అంశాలను కెసిఆర్ కు నేతలు వివరించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నికల గడువు దగ్గరపడుతున్నందున ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నందున, ఆ ప్రభావం ఉప ఎన్నిక ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రచారం, పోలింగ్ రోజు వ్యూహం, బూత్ మేనేజ్ మెంట్ వంటి అంశాలపై ముఖ్య నేతలకు కేసీఆర్ గా దిశానిర్దేశం చేశారు. ఇది ఇలా ఉంటే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఉప ఎన్నిక లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

**(మొదటి పేజీ తరువాయి)**

కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.


# పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల.

**నంద్యాలలో ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్. -మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబరు 23:**
రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిష్ణాతులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్,డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్




భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఎం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ



చేస్తామన్నారు. అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఎం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ ఖచ్చితంగా నిర్వహించాలి.






## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 23:**
మహానంది మండలంలో పైలట్ ప్రాతిపదికన జరగనున్న జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు ఖచ్చితత్వంతో, సమయపాలనతో సాగేందుకు సంపూర్ణ శిక్షణతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2027 జనాభా లెక్కల ముందస్తు సెన్సిటైజేషన్ కార్యక్రమాలపై నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా సమావేశంలో కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే 2027 జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు అత్యంత ప్రాధాన్యమైనవని, సెన్సస్ ప్రక్రియలో ఎన్యుమరేటర్‌లు, సూపర్వైజర్‌లు సంపూర్ణ శిక్షణ పొంది ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పనిని సమయపాలనతో, నిర్దిష్ట విధానంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించి పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. వచ్చే నెల 10 నుండి 30 వరకు మొదటి దశగా ఇళ్ల జాబితా మరియు ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు తెలియజేసి, ఈ దశకు అవసరమైన డిజిటల్ అసిస్టెంట్లకు ముందస్తు శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్, జిల్లా గణాంక అధికారి పోతల మోహనరమణ, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ మాధురి పాల్గొని సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రీ-టెస్ట్ కార్యకలాపాల లక్ష్యాలు, విధానాలు, సమయపాలన, మరియు డేటా సేకరణలో అనుసరించాల్సిన ప్రమాణాలపై సవివరంగా చర్చించారు. గణాంక అధికారి పోతల మోహనరమణ మాట్లాడుతూ, సెన్సస్ కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్నాయని, అందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లు, డేటా ఎంట్రీ టూల్స్ వినియోగంపై అధికారులు, డీలింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించామని తెలిపారు. రాబోయే ప్రధాన జనాభా లెక్కల 2027 సన్నాహక దశలో ఈ ప్రీ-టెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.
జిల్లాలో జనాభా లెక్కల ముందస్తు పరీక్ష కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సమన్వయం, శిక్షణ, క్షేత్ర స్థాయి వ్యూహాల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం చివర్లో జిల్లా అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి, క్షేత్రస్థాయి అమలు పద్ధతులు, సాంకేతిక సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు.

# రజక వృత్తిని పౌర సేవగా గుర్తించాలి.!

**-జీవో నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ధోబి పోస్టు భర్తీ చేసి రజక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలి.**

**-మన్నూరు భాస్కరయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం.**

**ఆంధ్రప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**
అక్టోబర్ 23 ఉదయం 11 గంటలకు టీ నరసింహ భవన్ ఎన్జీవో కాలనీ నంద్యాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదాల సంఘం ప్రధమ మహాసభ జరిగింది ఈ మహాసభలో మన్నూరు. భాస్కరయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికీ చేతివృత్తిదారులు ఉన్న వృత్తులు కోల్పోయి ఉపాధి కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అలాగే సేవా వృత్తిగా ఉన్న రజక వృత్తిదారుల పట్ల సమాజంలో చిన్న సోపు ఉందని రజక వృత్తిదారుల పట్ల కుల వ్యవక్షత. సామాజిక దాడులు నేటికీ కొనసాగుతుందని వీటిని అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని. రజక వృత్తిని పౌర సేవగా గుర్తించి వృత్తి చేసేందుకు ధోబి గాడ్స్ వర్క్ సెట్స్ అధునాతమైన మధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అలాగే జీవో నెంబర్ 27 ప్రకారం రజక కుటుంబాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి ఉపాధి కల్పించాలని ఇస్త్రీ చేస్తున్న వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అపార్ట్మెంట్ ఖమ్మం వాచ్మెన్ ఇస్త్రీదారులకు కనీస వేతన చట్టం అమలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రజక కార్పొరేషన్ కి కనీసం రెండు వేల కోట్ల రూపాయలు బీసీ బడ్జెట్ నుంచి విడుదల చేసి 90 శాతం సబ్సిడీతో రజక






వృత్తి కుటుంబాల అందరికీ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, రాష్ట్ర అధ్యక్షులు గురు శేఖర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇవ్వాలని నగర పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని రజక వృత్తిదారులకు స్థలాలిచ్చి గట్టి ఇల్లు కట్టి వారిని అలాగే పట్టణ ప్రాంతాల్లో మోడ్రన్ ధోబి గార్డ్ ఏర్పాటు చేసి రజక వృత్తిదారులు ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ మహాసభలో జిల్లా కన్వీనర్ సంద వారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో రజకు వృత్తుదారుల ప్రధమ మహాసభ జరుపుకుంటున్నామని రానున్న రోజుల్లో రజకుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పడిపోయే నూతన కమిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు, ఈ సభలో పాల్గొన్న నాయకులు శేషాద్రి సిహెచ్ శ్రీనివాసులు, రజక సంఘం నాయకులు జిల్లా శ్రీరాములు, జిల్లెల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం కమిటీ మెంబర్. తదితరులు మహాసభలో పాల్గొని ప్రసంగించారు, అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక 32 మందితో కమిటీ 12 మంది ఆఫీస్ పెరల్స్ తో ఏకీకృంగ కమిటీ ఎన్నికయింఅధ్యక్షులుగా. అధ్యక్షులుగా సుబ్బరాయుడు, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జమలయ్య రామకృష్ణ, శివప్రసాద్, గోకారం అయ్యా, సహాయ కార్యదర్శులుగా వి రామకృష్ణ, బోయ రేగుల చంద్ర, పాణ్యం రమేష్, ఎల వత్తుల వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కవిత, నరసింహులు తదితరులు ఆఫీస్ పేర్లుగా ఎన్నికయ్యారు,, జిల్లా మొత్తం 11 మండలాలు నంద్యాల పట్టణం నుంచి పాల్గొన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**విధి నిర్వహణలో అమరులైన పోలీసు త్యాగాలను మరవద్దు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.**

**విధి నిర్వహణలో అమరుడైన సురేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఏ ఎస్ పి ఎం.జావళి ఆల్ఫోన్స్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ అక్టోబర్ 23:**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ విధి నిర్వహణలో అమరుడైన జి.సురేంద్ర పిసి 432 వారి కుటుంబాన్ని నంద్యాల పట్టణ కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా ఏ ఎస్ పి సురేంద్ర భార్య శ్రావణి, కుమారులు సుభాష్ మరియు చైతన్య లతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకొని మీ యొక్క సమస్యలు ఏదైనా ఉన్న ఎడల వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించడంతో పాటు పోలీస్ శాఖ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పితో పాటు నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ అస్రర్ భాషా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన మంత్రి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నాడు నంద్యాల స్థానిక పెద్ద మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన భోజన నిర్వహణ తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు అవుతోందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, నాణ్యతలో లోపాలు ఉన్నా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా విద్యార్థినీ విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, రుచిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీఈవో జనార్ధన్ రెడ్డి , మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉర్దూ డిఐ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో ఈనెల 28నుండి ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి ఆలూరు అక్టోబర్ 23:**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం నుండి 31వ తేదీ శుక్రవారం వరకు ఆలూరు పట్టణములో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరము నందు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీమాన్ కీర్తిరాజదాస్ స్వామి గారిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహానికి పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక షిరిడీ సాయిబాబా సేవా భక్తబృందం ఆవిష్కరించారు.



# నాసిరకం మాంసం అమ్మితే క్రిమినల్ కేసులు పెడతాం.

**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 23:**
నాసిరకం మాంసం అమ్మ వద్దని నాణ్యమైన మాంసాన్ని అమ్మాలని బేతంచర్ల పట్టణంలోని చికెన్ మటన్ షాప్ లో యజమాలతో నిర్వహించిన సమావేశం నందు నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. నగర పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన చికెన్, మటన్ మాంసం యజమానులు మీరు అమ్మే మాంసము నాణ్యమైనదిగా ఉండాలని, మీ షాపులలో మరియు బైట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని షాప్ లోని వ్యర్థాలను రోడ్లపై , కాలువలలో మరియు బహిరంగ ప్రదేశాలలో వేయరాదని మీ దుకాణంలో పనిచేసే వారికి ఎలాంటి చర్మ వ్యాధులు ఉన్న వారిని గుర్తించి షాపు నుండి తొలగించాలని మీ దుకాణం నందు ఉపయోగించే పనిముట్లు పరిశుభ్రంగా ఉంచాలని చనిపోయిన జంతువుల మాంసం అమ్ముతున్నట్లు మా దృష్టికి వచ్చినచో మీపై క్రిమినల్ కేసులు పెడతామని తెలియజేశారు. మీ దుకాణానికి వచ్చే ప్రజలకు మాంసాన్ని ప్లాస్టిక్ కవర్లో వేయకుండా జ్యూట్ బ్యాగులలో వేసి ఇవ్వాలి లేదా షాప్ కి వచ్చే వారే స్టీల్ బాక్సు తెచ్చుకొనేటట్లు ప్రజలను ప్రోత్సహించాలి. కావున మాంసం వ్యాపారులందరు ట్రేడ్ లైసెన్స్ పొంది నగర పంచాయతీ వారి ఆదేశాలను తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజరు గారు ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, ఇన్చార్జిశానిటరీ మేస్త్రీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రజక ఆకాంక్ష సభ-3ను విజయవంతం చేయండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**ఆంధ్రప్రదేశ్ రజక సమాజ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “రజక ఆకాంక్ష సభలు” ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి సావిత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాజమండ్రి, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో ఈ సభలు ఇప్పటికే విజయవంతంగా పూర్తయిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు,నంద్యాల జిల్లా రజక సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జూటూరు వెంకటేశ్వర్లు, రైల్వే శ్రీనివాసులు, అధ్యక్షులు కొర్రపోలురు నాగరాజు , ప్రధాన కార్యదర్శి కౌలురు శ్రీనివాసులు,సుకుమాంబ కుమారి మాట్లాడుతూ అదే విధంగా, రాబోయే అక్టోబర్ 26, 2025 (ఆదివారం) న ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో “రజక ఆకాంక్ష సభ %-% 3” రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్పర్సన్ మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడతుందనీ తెలిపారు. రజక సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న నంద్యాల జిల్లా రజక సేవా సంఘం తరపున, రాష్ట్ర చైర్పర్సన్ శ్రీమతి సావిత్రి ఆహ్వానం మేరకు నంద్యాల జిల్లా రజక సంఘ నాయకులు, సోదరులు, సోదరీమణులను ఈ సభకు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తుమన్నారు.రజక సమాజ ఐక్యతకు, హక్కుల సాధనకు ఈ సభ ఎంతో కీలకమని భావిస్తూ, అందరు రజక సంఘ నాయకులు, సభ్యులు, యువతీ యువకులు సమష్టిగా పాల్గొని ఈ సభను విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బాల రంగయ్య, మంజీరా సీడ్స్ మద్దిలేటి, మల్లయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన.**

**రహదారి భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ అక్టోబర్ 23:**
నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి.

ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా “శక్తి” మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో ?? బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు.మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి.

# నంద్యాలలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**
వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా తొలిదశలో ఐదు మెడికల్ కళాశాలలను విజయవంతంగా ప్రారంభించి నేటికీ ఆ కళాశాలలో వైద్య విద్య కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో దుర్మార్గమైన చర్య అని, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ నందు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుడు నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మరియు వైసిపి కౌన్సిలర్లు మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వైద్య సేవలను అందించేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తొలి దశలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని మెడికల్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో వాటిని కూటమి ప్రభుత్వం కొనసాగించకుండా అడ్డుకుంటూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు.ఈ ఉద్యమానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ పూర్తి మద్దతును ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ లు సాదిక్ బాష, సమ్మద్, ఆరీఫ్ నాయక్, కలామ్ ,బాషా, తమీమ్, మజీద్, వైసీపీ నాయకులు అనిల్ అమృతరాజ్,మున్నయ్య, కన్నమ్మ,,లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, కత్తి శంకర్, దండే సుధాకర్, గన్ని కరీం, మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, సోహెల్ రానా, జుబేర్, చాంద్ బి, కుమ్మరి రాముడు, ఎర్రన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల బ్లడ్ సెంటర్‌లో ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు.

**- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అభిమానులు.**





**ఆంధ్రప్రదేశ్ నంద్యాల అక్టోబర్ 23:**
సినీ నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ఆయన అభిమానులు గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. నంద్యాలలోని బ్లడ్ సెంటర్ నందు అభిమానులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాస్ అభిమానులు మానవత్వం చాటుకుంటూ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తం అవసరమున్న వారికి ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు అభిమానులు తెలిపారు. అనంతరం అభిమానులంతా కలిసి కేక్ కట్ చేసి తమ అభిమాన నటుడి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రభాస్ అభిమానులైన చిన్న అన్న, భవానీ శంకర్, హాజీ సలీమ్, నాగార్జునుడు, శ్రీను, మల్లి, భాషా తదితరులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభిమానులు సేవా కార్యక్రమాలతో తమ ఆరాధ్య నటుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు.

# పంట నష్టపరిహారం కోసం మొక్కజొన్న రైతులు కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా.

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 రూపాయలు వెంటనే అమలు చేయాలి.**

**అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.**

**అధిక వర్షం వల్ల పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు 40వేలు నష్టపరిహారం చెల్లించాలి.**

**రైతులందరికీ పంటల బీమా వర్తింప చేయాలి.**

**ఉచిత టార్పాలిన్ పటాలు రైతులందరికీ ఇవ్వాలి.**

**ప్రతి గ్రామంలో రైతుల పంటలు ఆరబోసుకునుందుకు స్థలాన్ని కేటాయించాలి.**

**రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని వివిధ మండలాల్లో మొక్కజొన్న సాగుచేసిన రైతులతో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, సీఐ జోక్యంతో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు గార్లు రైతులను ఉద్దేశించి మాట్లాడు తూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 57 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు, ఒక్కొక్క ఎకరాకు పెట్టుబడిగా 30 వేల రూపాయలు, కౌలు 15 వేల నుండి 20 వేల రూపాయలకు చెల్లించి పెట్టుబడి పెట్టడం జరిగిందనీ, ఒక్క ఎకరా 30 నుండి 35 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల వల్ల పంట పొలాల్లో మరియు కల్లా లలో తడిసిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారూ. అరకురా పండిన మొక్కజొన్నలను అమ్ముకుందామంటే మధ్య దళారులు కేవలం 160 నుండి 1700 రూపాయల వరకు అడుగుతున్నారని, తూకాల్లో 5 కేజీలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఓట్లేసి గెలిపించిన జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం రైతుల గురించి పట్టించుకోవడంలేదని, అందువల్లనే గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులందరూ పనులు వదిలిపెట్టి కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చారని, ఇప్పటికైనా పాలకులారా కాస్త కులాల బాట పట్టండి రైతుల ఇబ్బందులు తెలుసుకోండి. కేంద్రంలోని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు ప్రకటించినటువంటి మద్దతు ధరలను అమలు జరపండి, అన్ని మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి అని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సకాలంలో ప్రభుత్వాలు అందించవు, యూరియా బస్తాలు అందించరూ, కనీసం మీరు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరుపరు ఎవరికోసం మీరు పరిపాలన సాగిస్తున్నారు అని జిల్లా జిల్లా ప్రజా ప్రతినిధులను దుయ్యబట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా పంట సాగు చేసి నష్టపోయిన రైతులందరికీ ఈ క్రాప్ బుకింగ్ తో సంబంధం లేకుండా ప్రతి రైతుకు ఎకరా కున్నల 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని, జిల్లాలోని ప్రతి మండలంలోనూ ప్రభుత్వమే పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వాలు ప్రకటించినటువంటి మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్నటువంటి మొత్తం పంటను కొనుగోలు చేయాలని, క్వింటా 2400 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో జరిగిన పంట నష్టం పై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా కొంపమని, పూర్తిస్థాయి విచారణ నిమిత్తం జిల్లాలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి నివేదిక తీస్తున్నామని, వీటి ఆధారంగా నష్టపరిహారం కోసం కృషి చేస్తామని అలాగే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతు ధరల అమలు విషయమై ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని, బహుశా రెండు మూడు రోజుల్లో వీటి పైన స్పష్టమైన నిర్ణయం వస్తుందని తద్వారా రైతులకు అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ హామీతో తాతకాలికంగా ఆందోళన నిర్మించుకుంటున్నామని, వీలైనంత త్వరగా కలెక్టర్ తమ రైతుల అన్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయులు, టి. వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఏ .సురేష్, పి .రామ్మోహన్ తోపాటు కోళ్ల రైతు సంఘం జిల్లా నాయకులు మార్క్, రైతు సంఘం నాయకులు గు రెడ్డి, నరేష్, రంగస్వామి, కేజే శ్రీనివాసరావు, సుందరేసన్, వివిధ గ్రామాల రైతులు మాధవరెడ్డి, భోగేశ్వర్ రెడ్డి, రమణ, హిమామ్ హుస్సేన్ వాళ్లతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ మహాసభకు మంత్రి ఫరూక్ ఆహ్వానం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**నంద్యాల స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ నందు ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగనున్న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ మహాసభకు మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ 12 వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దండు వీరయ్య మాదిగ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజయోత్సవ మహాసభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మధు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి.




**ఆంధ్రప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**
భారతదేశంలోని ప్రముఖ పురుగుల మందు కంపెనీ ఇండోఫీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారతదేశమంతటా 50 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని అపదబాందవ సేవ చైర్మన్ జీవీన్ శెట్టి మరియుకంపెనీ ప్రతినిధిలు ఏఎఫ్ఎం రామ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తో కలిసి 80 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణంతో పాటు వాతావరణం కాలుష్యం కాకుండా అరికట్టి మంచి ఆక్సిజన్ తో మనం, మన ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. మానవ మనుగడ ముందుకు సాగాలంటే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,కంపెనీ ఉద్యోగులు డిజిఈ సుబ్బారెడ్డి, డిజిఓ లోకేష్ రెడ్డి, నవీన్ రెడ్డి,సతీష్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24 అక్టోబర్ 2025

# నంద్యాల ఉర్దూ విద్యార్థుల కు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తా.!

## న్యాయ మరియుమైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.













**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:** నంద్యాల పట్టణంలోని ఖాదర్ బాద్ నరసింగరావు మెమోరియల్ మున్సిపల్ హై స్కూల్ నందు పదవ తరగతి ఉర్దూ మాధ్యమం ప్రాక్టీస్ మెటీరియల్ ను సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎమ్) తరుపున ఆవిష్కరణ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిఈడిఎమ్ డైరెక్టర్ కే. యాఖూబ్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని సిఈడిఎమ్ ఆధ్వర్యంలో ప్రచురితమైన పదవ తరగతి ఉర్దూ మాధ్యమం ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. తదనంతరం సిఈడిఎమ్ అసోసియేట్ మునీర్ అహ్మద్ తన ప్రసంగం లో మైనారిటీ విద్యార్థుల విద్యా పరం, గ్రూప్, డి. ఎస్. సి, టేట్ పోలీస్, తదితర ఉద్యోగాలు సాధించటకు ఉచిత కోచింగ్ ఇస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ కాలంలో విద్యార్థులకు సబ్జెక్టు వారి బోధన తొ పాటు కనీస కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం అన్నారు. త్వరలో స్థానిక ఉర్దూ భవన్ లో మైనారిటీ సంక్షేమ శాఖ తరుపున కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేసి మంచి ఫ్యాక్టల్టీ తొ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం చేస్తామన్నారు. స్కూల్, కాలేజీ విద్యార్థులు సాయంత్రానికి తమ కు అనుకూలంగా ఉన్న టైమ్ లో కంప్యూటర్ శిక్షణ తరగతుల కు హాజరు కావచ్చు అన్నారు. రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించిన ముగ్గురు పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు 11 నవంబర్ జాతీయ విద్య దినోత్సవం నాడు ఉర్దూ అకాడమీ ద్వారా పది వేలు, మెడల్, ప్రశంస పత్రాలు అందచేయటం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రమ శిక్షణ తొ రెగ్యులర్ గా పాఠశాల కు వచ్చి ఉన్నత విద్య అభ్యసించి తమ భవిష్యత్తు ను ఉజ్వలమైన భవిష్యత్తు గా మలుచుకొవాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మరియు రాష్ట్ర మైనార్టీలకు మంచి మనసున్న నాయకులు ఫరూక్ ఉండడం అదృష్టం అన్నారు. క్రమశిక్షణతో చదువు కొనసాగించాలని విద్యార్థుల ను కోరారు. సిఈడిఎమ్ డైరెక్టర్ యాఖూబ్ బాష మాట్లాడుతూ గత సంవత్సరం వరకు రెండు నెలలు పరీక్షలు ఉన్నాయి అనగా ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేసేవారు. కానీ ఈ విద్యా సంవత్సరం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ప్రత్యేక చేరువతొ ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ ను పబ్లిక్ పరీక్షల 6 నెలల ముందు పంపిన చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. నవంబర్ 5 వ తేదీ లోపల రాష్ట్రం లోని ప్రతి ఉర్దూ ఉన్నత పాఠశాల వరకు ఉచిత మెటీరియల్ పంపిణీ చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ తరుపున రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, నంద్యాల లో సిఈడిఎమ్ రీజనల్ సెంటర్ ఏర్పాటు, రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండూ, మూడు ర్యాంకులు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు ఉర్దూ అకాడమీ ద్వారా 5 వేల బదులు పది వేలు, మెడల్ ప్రశంస పత్రం అందచేయాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు. తదనంతరం నంద్యాల మండలం, మహానంది మండలంలోని పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు సిఈడిఎమ్ ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ అస్మద్దీన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లాహ, తెలుగుదేశం పార్టీ ప్రముఖ మైనారిటీ నాయకులు చాబోలు ఇలాయస్, ఉర్దూ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో ఉర్దూ విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టబోయే ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలి..

## పోలియోను నిర్మూలించాలి. - సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 23:** 5 సం లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలి. బిడ్డకు పోలియో చుక్కలు ఇప్పించడం వల్ల వచ్చె ఇమ్యూనిటి జీవితాంతం బిడ్డకు రక్షణగా ఉంటుంది. ముఖ్యంగా పోలియో సోకిన తర్వాత ఈ వ్యాధిని తగ్గించే ముందులు లేవు. కావున ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

అక్టోబర్ 24 న ప్రపంచ పోలియో నిర్మూలణ దినోత్సవం. పోలియో... పేరు వింటేనే గతం లో భయాందోళన కు గురైయ్యేవారు. పిల్లలకు అంగవైకల్యం తెచ్చి పెట్టే మహమ్మారి వ్యాధి అది. ఒకప్పుడు సరైన మందులు లేకపోవడంతో పోలియో నుండి పిల్లలను కాపాడలేకపోయారు. కానీ ప్రస్తుతం వ్యాధి నిరోదక వ్యాక్సిన్స్ వచ్చాయి. దీంతో వ్యాధిని సమూలంగా నియంత్రించగలుగుతున్నాయి ప్రభుత్వాలు. ప్రపంచాన్ని ఒకప్పుడు గజ గజలాడించిన ఈ వ్యాధి ప్రస్తుతం మన ప్రభుత్వాలు, ప్రభుత్వ వైద్యశాలల కృషి వల్ల ఈ వ్యాధి క్రమంగా తగ్గిపోయింది. ప్రపంచ ఆరోగ్యసంస్థలు పోలియో నిర్మూలణకు కృషి చేస్తున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

పోలియో వ్యాధి కి వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ జ్యోనస్ ఎడ్వర్డ్ సాక్ గారు. ప్రపంచాన్ని పోలియో రహితంగా మార్చడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం.



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త,డోన్.

దీని కోసం ప్రపంచ ఆరోగ్యసంస్థలు కృషి చేస్తున్నాయి. కావున అక్టోబర్ 24వ తేదిని ప్రపంచ పోలియో నిర్మూలణ దినోత్సవంగా జరుపుతున్నారు. ఈ వ్యాధి కలుషితమైన నీరు ద్వారా, అపరిశుభ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో, బహిరంగ మలవిసర్జనవల్ల, లాలాజలం వల్ల, తుమ్మిన దగ్గిన వెలువడే తుంపర్ల వల్ల ఈ వైరస్ వ్యాపిస్తుంది.

**వ్యాధి లక్షణాలు:**

ఫ్లూ జ్వరంలాగా ప్రారంభమవుతుంది. తీవ్రమైన జ్వరం , కాళ్ల చేతుల్లో విపరీతమైన నొప్పులు, తలనొప్పి,వికారం,వాంతులు, విరేచనాలు,కాళ్లు చేతులు బలహీనంగా వుండి కదల్చలేరు. జ్వరం మొదలైన వారం రోజుల్లో కాళ్ళు ఈడుస్తూ నడుస్తున్న ,ఏడ్చినప్పుడు పొట్ట ఒకవైపున ఎక్కువగా ఉబ్బుతున్న పోలియో జబ్బు అని అనుమానించాలి. జ్వరంలో ఫిట్స్ కూడ వస్తుంది. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యనిపుణులను సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

**జాగ్రత్తలు:**

ఒకసారి పోలియో వైరస్ శరీరంలో ప్రవేశించిదంటే దానిని నివారించే చికిత్సలు లేని కారణంగా ముందు జాగ్రత్తలతో పుట్టిన ప్రతి బిడ్డకు పోలియోచుక్కలు వేయించాలి. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పోలియో చుక్కల మందు ప్రతి ఆరోగ్య కేంద్రంలో(పి హెచ్ సి) ఉప కేంద్రం (సబ్ సెంటర్ )లలో ఉచితంగా పోలియో చుక్కలు వేస్తారు. కావున పుట్టబోయే ప్రతి బిడ్డకు చుక్కలు వేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# జగజ్జనని నగర్(6 వార్డ్ ) రోడ్లు. వీధి కాలువలు నిర్మించండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 23:**

నంద్యాల పట్టణంలోని అనేక వార్డులలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని జగజ్జనని నగర్ చుట్టుపక్క ప్రాంతంలోని( 6వార్డు ) రోడ్డు వీధి కాల్వలు నిర్మించి ప్రజల ఇబ్బందులను గుర్తించి విముక్తి చేయాలని. లే ఓట్లు లేవని మౌలిక వసతులు కల్పించడం లో కాలయాపన చేయడం తగదని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రము ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి మురళీధర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు వార్డు ప్రజలు వలి రమణ మౌలిసా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్.నాయకులు మాట్లాడుతూ...

నంద్యాల పట్టణంలో 42 వార్డులు ఉన్నాయని ఆయా ప్రాంతాలలో లేఅవుట్లు వేసిన ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు కొనుక్కొని కొత్తగా ఇండ్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని కానీ ఆ ప్రాంతాలలో రోడ్లు వీధి




కాలువలు లేకపోవడంతో ప్రజలు మట్టి రోడ్డుపై తిరుగుతున్న వృద్ధులు. చిన్నపిల్లలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఇప్పుడు ఆయా ప్రాంతాలలో లేఔట్ లేకపోవడంతో మేము మున్సిపాలిటీ పరిధిలోకి రాదని చెప్పడం విడ్డూరమని ఇంటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తూ మరోపక్క లేఒట్లు లేకపోవడం రోడ్డు వీధి కాలువలు నిర్మించలేమని చెప్పడం విచారకరమని అటువంటప్పుడు ఇంటి పన్ను వసూలు కూడా చేయకూడదని వెంటనే మున్సిపల్ అధికారులు స్థానిక మంత్రివర్యులు ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల పడుతున్న ఇబ్బందుల్లో గుర్తించి రోడ్లు వీధి కాలువలు నిర్మించాలని పై నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆయా ప్రాంత ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు సంసిద్ధం అవుతామని హెచ్చరించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.!

## -ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే నాగేంద్రప్ప.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 23:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా 'రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం గురువారం ఆళ్ళగడ్డ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్రప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ ఆగస్టు 5న ప్రారంభించిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నదన్నారు. గత ప్రభుత్వాలు ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోగా, సమస్యలు చెబితే వారిని ద్రోహులుగా ముద్రవేశాయని విమర్శించారు. ఇప్పుడు ఏడాది దాటినా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులపై సుమారు ?35 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఖాళీ ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తే, ప్రభుత్వం బకాయిలు తీర్చడమే కాక ఉద్యోగులకు గృహ కల నెరవేరుతుందని సూచించారు. జిల్లా కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ చర్చలు ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఉద్దేశంతో కాకుండా, సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలనే లక్ష్యంతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు నాలుగేళ్లుగా రిటైర్మెంట్ ప్రయోజనాలు పొందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు నరేంద్ర, సహాధ్యక్షుడు జమాలయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు రాజశేఖర్, సతీష్‌కుమార్ రెడ్డి, ఆరిఫ్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రథమ చికిత్స సిపిఆర్ పై అవగాహన.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో బొమ్మల సత్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సీపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గగన్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు నెరవాటి హాస్పిటల్ ప్రముఖ స్త్రీ ప్రసూతి వ్యాధి నిపుణురాలు డాక్టర్ అరుణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఆరోగ్యం మరియు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ సభ్యురాలు మాజీ రోటరీ ఇన్నర్ విల్ చైర్పర్సన్ శ్రీమతి వసుంధర ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ క్రాస్ క్లైమేట్ ఆక్షన్ బృందం సభ్యులు, రెడ్ క్రాస్ డీఎఫ్ఓ సమీ తదితరులు సహకరించారు వసుంధర మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ లో విద్యార్థులకు అవగాహన కల్పించే అన్ని సామాజిక అంశాలకు తన తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ మరియు నెరవాటి హాస్పిటల్ సంయుక్త సహకారంతో ఇతర స్వచ్ఛంద సహకారం కూడా తీసుకొని నంద్యాల జిల్లా ప్రజలకు సిపిఆర్ ప్రథమ చికిత్స అవగాహన కల్పించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. సందర్భంగా డాక్టర్ గగన్ ని డాక్టర్ అరుణకుమారి ని వసుంధర ని కళాశాల ఉపాధ్యాయులు సత్కరించారు.

# వైయస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో ట్రాన్స్ఫార్మర్ తీసివేయండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**




భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ బుడగంగాల కాలనీ ట్రాన్స్ఫార్మర్ తీసివేయాలి. ప్రజలకు ఇబ్బందికరంగా మారింది అని డి ఈ శ్రీనివాస రెడ్డి గారికి తపాలాలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పుల్లా నర్సింహులు మాట్లాడుతూ.. వైయస్సార్ నగర్ 38వ వార్డు నందు బుడగజంగం కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ఉంది,అయితే గతంలో అక్కడ జనాభా లేరు, ఇప్పుడు ఆ యొక్క బుడగ సంఘం కాలనీ పెరిగింది. ఆ యొక్క ట్రాన్స్ఫార్మర్ వలన ప్రజలు షార్ట్ సర్క్యూట్ అయ్యి చాలా ఇబ్బందులు పడుతున్నారు, గతంలో ఆ యొక్క ట్రాన్స్ఫార్మర్ కు గొర్రెలు తగిలి చనిపోయాయి. నిన్న కురిసిన వర్షాల వలన శ్రీనివాస్ అనే అబ్బాయికి షార్ట్ సర్క్యూట్ అయ్యి బొబ్బలెక్కి హాస్పిటల్లో చేరారు, అయినా అధికారులు పట్టించుకోలేదు, అలాగే అక్కడున్న లైన్మెన్ శివారెడ్డి కి,అదేవిధంగా కలెక్టర్ కి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయినా సమస్య ఆత్మకంగా ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ను తీసివేయలేదు,ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కూడా లేక అదేవిధంగా నిర్మించేటప్పుడు ఇంటికి ఆనుకుని ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ను నిర్మించడం జరిగింది. అందుకే ఈ ట్రాన్స్ఫార్మర్ వలన ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నారు,కాబట్టి తక్షణమే తక్షణమేఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ తొలగించి, ప్రజలకు ఇబ్బందికరంగా లేని స్థలంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు లేకపోతే ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కరెంట్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని వారు తెలిపారు. అలాగే ఈ ట ట్రాన్స్ఫార్మర్ వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన, కరెంట్ అధికారులే బాధ్యత వహించాలిసి వొస్తుంది అని వ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కడి నాయకులు రాఘవ,, శ్రీనివాసు, కులాయప్ప, శివప్రసాద్, వెంకటేశ్వర్లు,శీను, రాఘవ, శ్రీనివాసు, కులాయప్ప, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, శీను, మాధవి, నాగమ్మ, జమ్మక్క మాధవి, నాగమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాపై విమర్శలు చేసి .. ఇప్పుడు చేస్తున్నదేమిటి


## అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం రచ్చ





రాజమండ్రి, , **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**
వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా నకిలీ మద్యం విచ్చలవిడిగా విక్రయిచారని ఎండగట్టిన టిడిపి, ఇతర కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత తామేమీ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నకిలీ మద్యం గుట్టురట్టు అవడంతో అధికార పార్టీ పరిస్థితి పరనింద, ఆత్మస్తుతిలా మారింది. అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం కలకలం రేపింది. ఈ వ్యాపారంలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ వ్యవహారాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. సిటీ ఎంఎల్ఎకు అత్యంత సన్నిహితులలో ఒకరైన ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి మజ్జి రాంబాబు సిండికేట్ సభ్యునితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంభాషణలో నగరం, రూరల్‌లో మద్యం సరఫరా, అక్రమ అమ్మకాలు, పర్మిట్‌లపై సిండికేట్ నిర్ణయాలు, మద్యం బాటిల్‌పై ధరలు ఎలా పెంచాలి, బెల్ట్ షాపులు ఎలా నిర్వహించాలి, ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఎలా ఇవ్వాలి, ఎవరికి ఎంత శాతం ఇవ్వాలి, ఎలా అడ్డగోలుగా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించాలి అనే అంశాలతో పాటు ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసులు పెడితే సామూహికంగా ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ఏకంగా బైలా రాసుకుంటామని సెలవిచ్చారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్‌కు సంబంధించి 39 షాపు నిర్వాహకులు, యజమానులు సమావేశానికి హాజరు కావాలని ఆ సంభాషణ సారాంశం. జిల్లావ్యాప్తంగా 125 వైన్‌షాపులకు, మరో 25 బార్ అండ్ రెస్టారెంట్‌లకు దశలవారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం విదితమే. గడిచిన ఏడాది కాలంగా ఈ షాపులకు అనుబంధంగా బెల్ట్‌షాపులు నిర్వహించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనేది సుస్పష్టం. ఈ అక్రమాలకు భరోసా ఇచ్చేలా అధికార పార్టీ నేత తెలపడం చర్చనీయాంశంగా మారింది. పాలక పెద్దల కనుసన్నలలోనే పాలక పెద్దల కనుసన్నల్లోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందనేది సుస్పష్టం. తాజా ఘటనతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడం ఖాయమని తేటతెల్లమవుతోంది. ఈ నేపథ్యంలో మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ తనదు కాదంటూ సమాధానం ఇచ్చారా.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అదే నిజమైతే ఎవరనేది వెల్ల డించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. టిడిపి సిటీ అధ్యక్షునిగా ప్రకటించినప్పటికీ మజ్జి రాంబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. నగర ఎంఎ ల్ఎకు అత్యంత సన్ని హితుడు కావడంతో ఆయనపై రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి కుట్ర చేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియాతో లింకులు కలిగి ఉంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది.మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం రాజకీయ పెద్దల కనుసన్నలలోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందని సుస్పష్టం. ఈ ఉదంతంపై తొలుత మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఈ
ఆడియోను బహిర్గతం చేయడంతో పాటు మరుసటి రోజు పోలీసు ఉన్నతాధికారులను కలిసి సిండికేట్ అక్రమాలపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మజ్జి రాంబాబు సైతం మీడియా ముందుకు వచ్చి తాను మాట్లాడలేదని ఎఐ టెక్నాలజీని వినియోగించుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ వాపోయారు. తన రాజకీయ భవిష్యత్తుపై దురుద్దేశంతోనే మార్గాని భరత్ రామ్ ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. ఈ సమావేశం నిర్వహించిన హోటల్లోనే మద్యం సిండికేట్ సైతం సమావేశం అయింది. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాము ప్రభుత్వ నిబంధనల మేరకే వ్యాపారం చేస్తున్నామని తమను రాజకీయాల్లోకి లాగొద్దంటూ సెలవిచ్చారు.ఈ ఆడియో వెనుక ఎవరు ఉన్నారనే దానిపై ప్రభుత్వం, లేదా పోలీసుల నుంచి ఇప్పటివరకు ఎటువంటి. అధికార ప్రకటన రాలేదు. ఈ విషయమై మజ్జి రాంబాబును వివరణ కోరగా మద్యం షాపులు నష్టాల్లో కూరుకుపోతున్న నేపథ్యంలో వ్యాపార లావాదేవీలు క్షీణించాయని, ఈ నేపథ్యంలో రాజమండ్రి అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని 33 షాపు యజమానులతో స్థానిక హోటల్లో సమావేశం నిర్వహిస్తున్నామని, ఆ సమావేశంలో చర్చించే అంశాలన్నీ ఫోన్‌లో వివరించామన్నారు. మద్యం వ్యాపారంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం సర్వసాధారణం అని రాంబాబు తెలిపారు.

# నంద్యాల పెద్దాయన బొజ్జ వెంకట రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం.!

## ఘనంగా బొజ్జా వెంకటరెడ్డి 23వ వర్ధంతి వేడుకలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 23:**
గురువారం నంద్యాల పట్టణంలోని బొజ్జ వెంకటరెడ్డి అగ్రికల్చర్ ఫౌండేషన్ కార్యాలయంలో బొజ్జా వెంకటరెడ్డి గారి 23 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.బొజ్జా వెంకటరెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు రైతు సంఘ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. శ్రీ బొజ్జ వెంకటరెడ్డి నిబద్ధత, నైతికత, సేవా భావం కలిగిన ఆదర్శ ప్రజానాయకుడని, ఆయన గ్రామీణాభివృద్ధి, వ్యవసాయరంగ ప్రగతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు.

సర్పంచ్‌గా ప్రారంభమైన ఆయన ప్రజాసేవా యాత్ర శాసన సభ, పార్లమెంట్, జాతీయ స్థాయి నేతృత్వ స్థాయికి చేరి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు.శ్రీ వెంకటరెడ్డి 1932లో నంద్యాల తాలూకా పులిమద్ది గ్రామంలో జన్మించారు. న్యాయశాస్త్ర విద్య అనంతరం 1956లో సర్పంచ్‌గా ఎన్నికై ప్రజాసేవా పథాన్ని ప్రారంభించారు. అనంతరం నంద్యాల సమితి అధ్యక్షుడిగా (1962%–%1973), భూసంస్థ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా (1964%–%1971), శాసనసభ్యుడిగా (1962%–%1978) మరియు పార్లమెంట్ సభ్యుడిగా (1989%–%1991) సేవలందించిన వెంకటరెడ్డి
న్యాయవాది, రైతు, శాసనకర్త, పార్లమెంటేరియన్, సంస్కర్తగా భిన్న భూమికల్లో ప్రజల కోసం పనిచేశారని అన్నారు.శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో రోడ్లు, విద్యా సదుపాయాలు, పాఠశాలలు, వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. నంద్యాలలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పి, ప్రాంతీయ వివాదాలను సక్రమంగా పరిష్కరించి అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను సాధించారని తెలిపారు.
దేశ రాజకీయాలలోనూ ఆయన ప్రతిభ ప్రత్యేకంగా నిలిచిందనీ 1977లో నీలం సంజీవరెడ్డి గారి విజయానికి కీలకంగా సహకరించిన ఆయన, 1991 మరియు 1996లో ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించారని గుర్తు చేసారు. జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వ్యవహరిస్తూ రైతుల కోసం శిక్షణా కార్యక్రమాలు, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, గిడ్డంగులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసిన గొప్ప వ్యక్తనీ, రాయలసీమ సాగునీటి అభివృద్ధికి శ్రీ వెంకటరెడ్డి గారు చూపిన నిబద్ధత విశేషమైందని పేర్కొన్నారు.ప్రధానంగా శ్రీశైలం కుడికాలువ లో గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి వల్ల రాయలసీమ రైతులకు దీర్ఘకాలిక లాభాలు కలిగాయని ఆ మహనీయుడిని నేటి రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, విశ్రాంత యూనియన్ బ్యాంక్ ఎజియం శివనాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, మద్దిలేటిరెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, క్రిష్ణమోహన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ బొజ్జ వెంకటరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక స్మారక పత్రాన్ని విడుదల చేశారు.



# కార్తీక మాసం ప్రారంభం

### విశేషంగా శివకేశవ పూజలు -వ్రతాలు నోములకు ప్రత్యేకం



తిరుమల, , **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు.31న అక్షయ నవమి, జగద్దాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు.నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్? నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి




తిరువనంతపురం, , **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి** మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్




న్యూఢిల్లీ, , **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి**
కూటమి తరపున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హెూటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రమే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అయితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమర్శలకు ఎక్కుపెట్టింది. తేజస్వి యాదవ్, ఆయన మద్దతుదారులు.. రాహుల్ నాయకత్వాన్ని అవమానించారంటూ వ్యాఖ్యానించింది. తాజా పరిణామాలపై బీజేపీ నేత షెహజాద్ పూనవాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'నిన్నటి వరకూ రాహుల్ గాంధీయే కూటమి ముఖచిత్రంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని స్పష్టమవుతోంది. ఈ కూటమికి గందరగోళం, విభజన, పదవుల కోసం ఆశ తప్ప.. ఒక లక్ష్యం గానీ, దార్శనికత గానీ లేవు' అంటూ ఎద్దేవా చేశారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య



అమరావతి, , **అక్టోబర్23 ఆంధ్ర ప్రగతి** :కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం



- సిరీస్ కోల్పోయిన టీమ్‌ఇండియా
- సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
- ఆదుకున్న రోహిత్, అయ్యర్!
- మరోసారి విఫలమైన కోహ్లి

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్‌ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్‌లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్‌లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులతో 74), కూపర్ కన్నోల్లీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది.ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్షదీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 దాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు.మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లీ, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

## కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి

- టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్



ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు.మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లీ(802), సచిన్ టెండూల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లీని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లీ డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లీ.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.

## శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ప్రతికా రావల్(134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సులతో 122), స్మృతి మంధాన(95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సులతో 109) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి 48 ఓవర్లలో 2 వికెట్లకు 329 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(51 బంతుల్లో 10 ఫోర్లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్, సుజీ బేట్స్ చెరో వికెట్ తీసారు. సెమీ ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. 49 బంతుల్లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ సాధించగా.. ప్రతికా రావల్ 75 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకుంది. అనంతరం మరింత ధాటిగా ఆడిన జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా మంధాన భారీ సిక్సర్లతో విరుచుకుపడింది. 88 బంతుల్లో మంధాన శతకం సాధించగా.. ప్రతికా రావల్ 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. తొలి వికెట్‌కు 212 పరుగులు జోడించిన అనంతరం మంధానను సుజీ బేట్స్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన జెమీమా కూడా నిలకడగా ఆడగా.. ప్రతికా రావల్‌ను అమెలియా కేర్ ఔట్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 76 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా చెలరేగింది.

## విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్



ఆస్ట్రేలియా సిరీస్‌లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్‌లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ ఆశించారు. కానీ అడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్‌కు రెండు షాక్‌లు తగిలాయి. తొలి బంతికి గిల్ ఔట్ కాగా, ఆరో బాల్‌కు విరాట్ పెవిలియన్‌కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లీ ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే %డిఔ%గా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్ 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్‌లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్‌లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్‌లో జరిగిన టెస్టులో, %ు%20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్‌గా నిలిచాడు. అయితే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో డకౌట్ అవ్వడం ఇది విరాట్‌కు రెండోసారి. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్‌లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు.ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్‌కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్‌లో కోహ్లీ ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్‌లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్‌తో అడిలైడ్ గ్రౌండ్‌లో తొలి డకౌట్ నమోదు చేశాడు.

## కొత్త చరిత్ర క్రియేట్ చేసిన ప్రతీక రావల్

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత క్రికెట్‌లో ఒక కొత్త చరిత్ర క్రియేట్ చేసింది. యువ ఓపెనర్ ప్రతీక రావల్ న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించింది. ఇది ఆమె వన్డే కెరీర్‌లో రెండో సెంచరీ కాగా, ఈ వరల్డ్ కప్‌లో తొలి సెంచరీ. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన కూడా సెంచరీ చేయడంతో, మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే తొలిసారిగా రికార్డు అయింది. తన సెంచరీతో పాటు, ప్రతీక అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ప్రతీక రావల్ తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. ఢిల్లీకి చెందిన ఈ యంగ్ బ్యాటర్, తన 23వ వన్డే ఇన్నింగ్స్‌లో 120 బంతులు ఎదుర్కొని తన కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో రెండవసారి 50 పరుగుల మార్కును దాటిన ప్రతీక, ఈసారి దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమైంది. ఈ మ్యాచ్‌లో ప్రతీక, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధాన సెంచరీ తర్వాత అవుట్ అయినా, ప్రతీక తన సెంచరీని పూర్తి చేసుకుని జట్టుకు మంచి స్కోరు అందించడంలో కీలకమైంది. ప్రతీక సెంచరీ చేయడంతో భారత క్రికెట్‌లో ఒక అరుదైన రికార్డు నమోదైంది.కానీ, భారత్ తరఫున ఒకే మ్యాచ్‌లో ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే మొదటిసారి. మంధాన, ప్రతీక ఈ అరుదైన ఘనతను సాధించారు. సెంచరీతో పాటు, ప్రతీక తన వన్డే కెరీర్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసి ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ప్రతీక రావల్ కేవలం 23 ఇన్నింగ్స్‌లలోనే 1000 వన్డే పరుగులు పూర్తి చేసింది. ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ లిండ్సే రీలర్ పేరిట ఉన్న ఈ ప్రపంచ రికార్డును ప్రతీక సమం చేసింది. ఈ యువ బ్యాటర్ రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.



## కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్


బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్నీ ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

# 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!




ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.

# ఆశా మేరీపై ఎన్నో ఆశలు!



కొన్ని సినిమాల్లో హీరో హీరోయిన్ల క్యారెక్టర్ల కంటే కూడా ఇంకొందరు చేసే పాత్రలే సినిమాపై ఆసక్తిని పెంచుతాయి. ఇప్పుడలాంటి సిట్యుయేషన్సే ఏర్పడ్డాయి. ప్రియదర్శి, ఆనంది ప్రధాన పాత్రల్లో వస్తోన్న ప్రేమంటే సినిమాలో నటి, యాంకర్ సుమ కీలక పాత్రలో కనిపించనున్నారు. కామెడీ ప్రధానంగా వస్తోన్న ఈ మూవీలో సుమ క్యారెక్టర్ నవ్వుల్ని పూయించడమే కాకుండా ఆడియన్స్ ను అలరించడం ఖాయమనే అనిపిస్తోంది. ఎంతమంది వచ్చినా ఆమె ప్లేస్ మారలేదు తెలుగు ఆడియన్స్ అందరికీ సుమ పరిచయస్తురాలే. కేవలం యాంకర్ గా మాత్రమే కాకుండా సినిమాల్లో తన కామెడీ టైమింగ్ తో అభిమానులను అలరిస్తూ వస్తున్నారు సుమ. ఇండస్ట్రీలోకి ఎంతోమంది కొత్త యాంకర్లు వస్తున్నప్పటికీ, సుమ స్థానం మాత్రం చెక్కు చెదరలేదు. ఇప్పటికీ పెద్ద సినిమాల ఈవెంట్ అంటే దానికి హోస్ట్ గా సుమ నే ఉంటారు. తన కామెడీ టైమింగ్ తో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేస్తూ ఎంతో హుందాగా ఈవెంట్స్ ను హోస్ట్ చేస్తుంటారు సుమ. జయమ్మ పంచాయితీలో ఆఖరిగా కనిపించిన సుమ అలాంటి సుమ ఆఖరిగా జయమ్మ పంచాయితీ అనే సినిమాలో నటించారు ఆ సినిమా ఆడకపోయినా, సుమ తన యాక్టింగ్ తో ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. ఆ సినిమాలో ఎంతో నేచురల్ ఎమోషన్స్ తో సుమ నటించిన తీరు, దానికి కామెడీని జోడించిన విధానం అందరినీ ఎట్రాక్ట్ చేసింది. ఇప్పుడు సుమ, నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతూ వస్తోన్న ప్రేమంటే అనే రొమాంటిక్ థ్రిల్లర్ లో కీలక పాత్రలో కనిపించనున్నారు. పోలీస్ పాత్రలో సుమ మొదటి నుంచే ఈ సినిమాకు మంచి బజ్ ఉంది. సినిమా ముహూర్తానికి రానా క్లాప్ కొట్టడం, సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విచ్ఛాన్ చేయడంతో పూజా కార్యక్రమాల నుంచే ప్రేమంటే అందరి దృష్టినీ ఆకర్షించింది. అయితే ఈ సినిమాలో సుమ ఆశా మేరీ అనే పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో సుమ పోలీస్ యూనీఫాంలో అందరి దృష్టినీ ఆకర్షించారు. సినిమాలో హైలైట్ గా సుమ సీన్స్ అయితే ఈ సినిమాలో సుమ క్యారెక్టర్ పోలీస్ అయినప్పటికీ ఆమె తన వృత్తి రీత్యా పెద్దగా స్ట్రిక్ట్ ఆఫీసరేమీ కాదు. పోలీసు క్యారెక్టర్ లో కూడా సుమ కామెడీ చేస్తూ కనిపించనున్నారని ఆల్రెడీ రిలీజైన కంటెంట్ చూస్తుంటే క్లారిటీ వస్తోంది. పోలీస్ ఆఫీసర్ పాత్రలో సుమ ఎలాంటి కామెడీ చేసి అలరించనున్నారో అని చూడ్డానికి ఆడియన్స్ ఎంతో ఎగ్జైంటిగ్ గా ఉన్నారు. సినిమాలో ప్రియదర్శి, ఆనంది లీడ్ రోల్స్ చేసినప్పటికీ ప్రేమంటే లో సుమ నటించిన కొన్ని సీన్స్ సినిమా మొత్తానికే హైలైట్ గా నిలిచాయని, ఆమె పాత్రపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు చిత్ర మేకర్స్. మరి ఆశా మేరీ ఆడియన్స్ ను ఏ మేర అలరించి, ఆకట్టుకుంటుందో చూడాలి.

# మెహరీన్ మెరుపులు


టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాధ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# సంక్రాంతి రేసులోకి 'రాజాసాబ్'

### ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా కలర్‌ఫుల్ పోస్టర్

బాహుబలి, బాహుబలి-2 చిత్రాలు సాధించిన భారీ విజయాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన ప్రభాస్ ఆ తరువాత ఏ సినిమా చేసిన ఇండియా లెవల్‌లో ఆ చిత్రంపై అందరి అటెన్షన్ ఉంటుంది. ఇటీవల 'కల్కి..'తో మరో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్' చిత్రంతో పాటు 'ఫౌజీ' చిత్రాల షూటింగ్‌లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 23న గురువారం ఈ రెబల్‌స్టార్ పుట్టినరోజు సందర్భంగా 'రాజాసాబ్'నుంచి కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేయడంతో పాటు చిత్రాన్ని జనవరి 9న సంక్రాంతి రేసులో విడుదల చేస్తున్నట్లుగా మరోసారి కన్‌ఫర్మ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ కలర్‌ఫుల్‌గా చూడగానే ఆకట్టుకునే విధంగా ఉంది. మేళతాళాలతో ప్రభాస్‌ను ఊరి ప్రజలు ఆహ్వానిస్తున్నట్లు ఉన్న ఈ పోస్టర్‌ను చూసి ప్రభాస్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మారుతి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు కూడా మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. హారర్ కామెడి నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం దాదాపు చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఇటీవల యూరప్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుందని తెలిసింది. ఇక 2026 సంక్రాంతికి 'రాజాసాబ్'తో పాటు మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒకరాజు', రవితేజ 'ఆర్‌టీ 76' సినిమాలు కూడా విడుదల కాబోతున్నాయి.




# మెగా అభిమానులకు తీపి కబురు.. మళ్లీ తండ్రి కాబోతున్న రామ్ చరణ్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల దంపతుల ఇంట మరోసారి సంతోషం వెల్లివిరిసింది. ఉపాసన రెండోసారి గర్భం దాల్చినట్లు తెలుస్తోంది. ఈ శుభవార్తను ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా తన నివాసంలో జరిగిన వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను ఉపాసన పంచుకున్నారు. ఆ వీడియో ద్వారా తాను గర్భవతిననే విషయాన్ని ఆమె సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ వార్త బయటకు వచ్చిన కొన్ని రోజులకే, ఆమె కోసం కుటుంబ సభ్యులు సీమంతం వేడుకను ఘనంగా నిర్వహించినట్లు సమాచారం. ఈ కార్యక్రమం అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు మెగా కుటుంబ సభ్యులతో పాటు ఉపాసన తల్లిదండ్రులు, కామినేని కుటుంబ సభ్యులు హాజరయ్యారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవాతో పాటు పలువురు టాలీవుడ్ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాసన దంపతులను ఆశీర్వదించారు. ప్రస్తుతం ఈ సీమంతం వేడుకకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.